## పలు శుభ కార్యక్రమాలకు హాజరైన బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, మే 16 (అనంత ప్రభ)
తాడిపత్రి పుట్లూరు రోడ్డు నందు గల ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు పరిమి కృష్ణవేణి విక్రమ్ ల కుమారుడు ఉజ్వల తెజేష్ నాయుడు వెడ్స్ సుజని వారి వివాహ కార్యక్రమమునకు మరియు పప్పూరు అశ్వర్థనారాయణ స్వామి వారి సన్నిధిలో బాలం( జ్యోతి వెడ్స్ జగదీష్ ) వారి వివాహ కార్యక్రమానికి వైస్సార్సీపీ సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాయలచెరువు బలిజ సంఘం ప్రసిడెంట్ నాగేంద్ర మనవుని పుట్టిన రోజు వేడుకల్లో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయిడు, రామేశ్వరరెడ్డి, జగదీష్, నాగప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



యాడికి, మే 16 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మాదాల అనిల్, పరిమి చరన్, నెట్టికంటయ్య, మెకానిక్ బాబు, జాఫర్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అగాపే వృద్ధాశ్రమములో అన్నదానం



యాడికి, మే 16 (అనంత ప్రభ)
తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా జెసి కుటుంబ వీరాభిమాని గండికోట లక్ష్మణ్ ఆధ్వర్యంలో యాడికి మండలములోని పలు వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని అగాపే వృద్ధాశ్రమం నందు కేకు కట్ చేసి వృద్ధులతో జేసీ అస్మిత్ రెడ్డికి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ గండికోట లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండికోట లక్ష్మణ్ మిత్ర బృందం పాల్గొన్నారు.

## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న వైసీపీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు



యాడికి, మే 16 (అనంత ప్రభ)
తాడపత్రి పట్టణంలోని ఏఎన్ఆర్ గార్డెన్స్ లో రాయలచెరువు గ్రామానికి చెందిన పరిమి కృష్ణవేణి పరిమి విక్రమ్ ల కుమారుడు ఉజ్వల్ తేజస్ నాయుడు వెడ్స్ సుజిని ల వివాహ మహోత్సవానికి మరియు గుత్తి మండలం బాట సుంకులమ్మ దేవాలయం దగ్గర శ్రీ చక్ర కళ్యాణ మండపము నందు తూట్రాళ్లపల్లి రామావల్ల గంగరాజు, నాగమ్మ కుమార్తె పెళ్లికూతురు లలిత (గాయత్రి ), పెళ్లికుమారుడు ధనుంజయల వివాహ మహోత్సవానికి యాడికి వైకాపా మండల కన్వీనర్ ఎం సంజీవ రాయుడు పాల్గొని నూతన వధూవరులను ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో నిత్యం నిండు నూరేళ్లు కలకాలం కలిసి ఉండాలని ఆశీర్వదించారు. మండల కన్వీనర్ సంజీవ రాయుడుతో పాటు ఎం రామసుబ్బయ్య, గోపాల్, కిట్టయ్య, యు నాగిరెడ్డి, కె నారాయణరెడ్డి, పి జయరామిరెడ్డి, బి నాగేశ్వర రెడ్డి, బి కులశేఖర్ రెడ్డి, డి నారాయణస్వామి, కె లక్ష్మి రంగయ్య పాల్గొన్నారు.

## ఏ పీ ఆర్ జె సి మరియు పాలీసెట్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచిన వాగ్దేవి పాఠశాల విద్యార్థులు



యాడికి, మే 16 (అనంత ప్రభ)
ఏ పి ఆర్ జె సి మరియు పాలీసెట్ ఫలితాలలో యాడికి మండల కేంద్రములోని వాగ్దేవి పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 594 మార్కులతో తాలూకా టాపర్ గా నిలిచిన సోహిత్ ఏపీఆర్జేసీ లో కూడా 150 మార్కులకు గాను 121 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 341వ ర్యాంకును కైవసం చేసుకుని మండల టాపర్ గా నిలిచాడని, అదేవిధంగా అరుణ్ కుమార్ కూడా బైపీసీలో 150 మార్కులకు గాను 116 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 153 ర్యాంకుతో యాడికి మండల టాపర్ గా నిలిచారని, భవ్య 116 మార్కులతో 473 ర్యాంకును, లికిత 116 మార్కులతో 474 ర్యాంకును, సాయి రంగడు 114 మార్కులతో 529 వ ర్యాంకును సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని, అదేవిధంగా పాలిసెట్ లో కూడా భవ్య 114 మార్కులతో 623 ర్యాంకుతో మండల టాపర్ గా నిలిచిందని, సాయి రంగడు 112 మార్కులతో 1068వ ర్యాంకు, లిఖిత 110 మార్కులతో 1599 వ ర్యాంకు, అరుణ్ కుమార్ 106 మార్కులతో 2690 ర్యాంకును సాధించారని ఇంతటి మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ శివప్రసాద్ రెడ్డి అభినందిస్తూ విద్యార్థులకు సహకరించినటువంటి తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను కొనియాడారు

## ఏపీ రెసిడెన్షియల్ నాలుగో తరగతి ఫలితాల్లో విజన్ విద్యార్థుల అత్యున్నత ప్రతిభ




యాడికి, మే 16 (అనంత ప్రభ)
ఏపీ రెసిడెన్షియల్ నాలుగో తరగతి పరీక్ష ఫలితాలలో యాడికి మండల కేంద్రంలోని విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కి చెందిన 4వ తరగతి విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు. పి హరిణి 92 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 107 ర్యాంకు, డి. సిరిణ్ తాజ్ 89 మార్కులతో 286 ర్యాంకు, ఎస్. ఇషాన రెడ్డి 89 మార్కులతో 297 ర్యాంకు, వి యోగేష్ లకి 86 మార్కులతో 493 ర్యాంకు, సి తేజ ప్రతాప్ 82 మార్కులతో 832 ర్యాంక్, వి.తేజస్విని 81 మార్కులతో 974 ర్యాంకు, 80 మార్కులతో వై జోవిక 1080 ర్యాంకు, ఐ. భార్గవి 79 మార్కులతో 1101 ర్యాంకు సాధించడం జరిగిందని, మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు విశ్వనాథ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించిన డాక్టర్. పావని



ఉరవకొండ, మే 16 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్.పావని ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి పావని మాట్లాడుతూ పగలు సమయంలో కుట్టే టైగర్ దోమ కాటు వలన డెంగు జ్వరం వస్తోందని అన్నారు. తద్వారా అధిక జ్వరం, కాళ్లు, కీళ్లు , కండరాల నొప్పులు, వంటిపై ఎర్రటిదద్దుర్లు ఏర్పడడం, వాంతి రావడం లాంటి భ్రాంతి కలగడం కనుగ్రుడ్లను అటు ఇటు తిప్ప లేకపోవడంలాంటి లక్షణాలు ఉంటాయని ఆమె అన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టాలంటే వారానికి ఒక రోజు డ్రై డే పాటించాలని, అనవసర నీటి నిల్వలు తొలగించడం, మన ఇంటి పరిసర ప్రాంతాలలో వేస్ట్ గా పడవేసిన పాత టైర్లను కాల్చివేయాలని, అలాగే పాత టైర్లలో నీటి నిల్వ ఉండడం వల్ల దోమల గుడ్లను పెట్టడంతో దోమలు వ్యాప్తి చెందుతుందని ఆమె సూచించారు. దోమలు కుట్టకుండా తప్పనిసరిగా దోమ తెరలని వాడాలని ఆమె సూచించారు. అదేవిధంగా
డెంగు సోకిన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందులని అర్హత లేని వైద్యుల వద్దకు పోరాదని సూచించారు.
ఈ కార్యక్రమంలో రాకెట్ల పిహెచ్సి డాక్టర్ పావని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్, ఎండి షఫీ, స్టాఫ్ నర్సులు సునీత, కుమారి , ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ ,గౌస్ పీరా, లక్ష్మి , ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ కుమార్ వివాహానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



కూడేరు, మే 16 (అనంత ప్రభ)
కూడేరు మండలం పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గోసాలఈశ్వరమ్మ, సత్యమయ్య చిన్న కుమారుడు ప్రశాంత్ కుమార్ వివాహము మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణమండపం నందు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ పెళ్లి వేడుకకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి వెంటే మండల తెదేపా నాయకులు పెద్ద ఎత్తున వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి,జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేశు, మండల ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డిపల్లి శివయ్య,బొమ్మయ్య, కురుగుంట మలోబులు, అరవకూరు పుట్ట నరేష్, చిన్న ఈశ్వరయ్య, నాగిరెడ్డిపల్లి రామంజి, తదితరులు హాజరయ్యారు.

## జకీవుల్లా కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి లోకేష్




అనంతపురం, మే 16 (అనంత ప్రభ)
అనంతపురం ఇటీవల మరణించిన అనంతపురం టీడీపీ మైనార్టీ నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేఎమ్ జకీవుల్లా కుటుంబ సభ్యులను విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. అనంతపురంలోని వారి నివాసంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి మంత్రి రామ్మోహన్ నాయుడు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు జకీవుల్లా చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం జకీవుల్లా తండ్రి గారైన మాజీ ఎంపీ కేఎమ్ సైఫుల్లా, జకీవుల్లా కుమారుడు కేఎమ్ అర్షదుల్లా, దివంగత జకీవుల్లా సోదరుడి కుమారుడు కేఎమ్ అర్ఫతుల్లాతో పాటు ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చారు. జకీవుల్లా పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సైఫుల్లా గారి కుటుంబానికి పార్టీకి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జకీవుల్లా మృతిపట్ల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నేడు బీట్ ది హీట్ థీమ్ పై స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



యాడికి, మే 16 (అనంత ప్రభ)
దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి నెల మూడో శనివారం ఒక్కో థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ క్రమంలోనే నేడు బీట్ ది హీట్ థీమ్ పై యాడికి మండలంలోని అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని యాడికి ఎంపీడీవో వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు

## పరిమి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



యాడికి, మే 16 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామానికి చెందిన లీలావతి ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మరియు పరిమి విక్రం దంపతుల కుమారుని వివాహ వేడుకలు తాడిపత్రి పట్టణంలోని ఏ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, యాడికి టీడీపీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, యాడికి మండల మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య పాల్గొని నూతన వధూవరులైన సుజని తేజస్ నాయుడును ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు

## నేడు పెన్నాహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



ఉరవకొండ, మే 16 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం పెన్నా అహోబిలం నందు ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా 17-5-2025 శనివారం రోజున ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, మంగళ హారతి, అనంతరం ఉదయం 11 గంటలకు భక్త జన సందోహం మధ్య భక్తిశ్రద్ధలతో మడుగుతేరు సాయంత్రం 5 గంటలకు దూళ్ళో ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే.రమేష్ బాబు తెలియజేశారు.

## ఆర్డిటిని కాపాడుకుందాం... కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ వడ్డే రమాదేవి



కూడేరు, మే 16 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామం నందు శుక్రవారం రోజున ప్రజలంతా స్వచ్ఛందంగా రాజకీయ పార్టీలు కు అతీతంగా ఆర్ డి టి ని కాపాడుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ వడ్డే రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలో ప్రతి గ్రామంలోను ఆర్ డి టి స్వచ్ఛందంగా సేవలను అందించిన విషయం అందరికీ విదేయతమేనని, నిరుపేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవ అందించిందని ఆర్ డి టి సంస్థ యొక్క సేవలు ఎన్నటికి మరువలేనని అందువల్ల ఆర్డిటి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆర్డిటి సేవ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్పంచ్ వడ్డే రమాదేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కమ్మూరు వద్ద రోడ్డు ప్రమాదం మహిళకు తీవ్ర గాయాలు



కూడేరు, మే 16 (అనంత ప్రభ)
అనంతపురం బళ్లారి జాతీయ రహదారిపై కమ్మూరు సైనిక్ పురం దగ్గర శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. కూడేరు నుంచి అనంతపురానికి ద్విచక్ర వాహనంలో వెళ్తున్న కూడేరు కు చెందిన మెడకల్ స్టోర్ రమేష్ భార్య విజయలక్ష్మి(44) బళ్లారి నుంచి అనంతపురానికి వెళ్తున్న ఏపీ 39 7922 కారు ఓవర్ టేక్ చేసే సమయంలో టూవీలర్ను గుద్ధి వెళ్లిపోయింది. ఈ సమయంలో బైక్ లో ఉన్న విజయలక్ష్మి కు తీవ్ర గాయాలయ్యాయి . ఉరవకొండ నుంచి వస్తున్న కారు వారిని చూసి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలియజేశారు.



